


**ఆగివున్న లారీని ఢీకొట్టిన ట్రావెల్ బస్సు ఐదుగురు మృతి**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 11 జనవరి, 2025 | పేజీలు : 6




## ఆలయ అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/దేవరకొండ :** ప్రతి ఒక్కరూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ఆ దేవదేవుని అనుగ్రహం పొందాలని దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని గరుడాద్రి నగర్ సంతోషిమాత, వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం తాను ప్రత్యేక శ్రద్ధ చూపుతానని ఎంఎల్‌ఎ హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎంఎల్‌ఎను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సిరాజ్‌ఖాన్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దరఖాస్తులను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/డిండి :** ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ కానీ ప్రజలు, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోలేకపోయిన ప్రజలు మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికి ఇంత వరకు ఆన్‌లైన్ కాకపోవడంతో ప్రతి రోజు ఎంపిడివో కార్యాలయం చుట్టూ ప్రజలు తిరుగుతున్నారని, జిల్లా కలెక్టర్ ప్రజా పాలన దరఖాస్తులు చేసుకోవాలని చెప్పినప్పటికి మండల కేంద్రంలో ఈ సమస్యకు పరిష్కారం జరగడం లేదని వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ అన్నారు.

## పరామర్శ

**ప్రజాపక్షం/డిండి :** డిండి (గుండ్లపల్లి) మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చల్లమాల శ్రీనయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో శ్రీనయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపాలిన ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్. ఆయన వెంట పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, వెంకటయ్యగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, నాయకులు నాగార్జున్‌రెడ్డి, సమిత్‌రెడ్డి, హరికృష్ణ, లక్ష్మమ్మ, రవి, రామ్చంద్ర ఉన్నారు.



# భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు





**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాలు భక్తులతో కీటకిరిసాయి. తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని రామగిరి లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వైకుంఠ ద్వారంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ బుర్రి చైతన్య, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి,వంగాల అనిల్ రెడ్డి, వికాస తరంగిణి అధ్యక్షురాలు చొక్కారపు మాధవి, భాష్యం జగన్నాథచార్యులు, ఎర్రమాధ సుజాత,ఈశ్వర్ రెడ్డి, రాజేష్, శిరీష్,అక్కినపల్లి పద్మ,చకిలం వేణుగోపాలరావు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ముక్కోటి ఏకాదశి సందర్భంగా తులసి నగర్ లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్తర ద్వారం ద్వారా శ్రీ సత్యనారాయణ స్వామి, శ్రీ ఆంజనేయ స్వాములను దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శివప్రసాద్ శర్మ,హరి శర్మ, హనుమంత చార్యులు, సిబ్బంది శేఖర్, గోదాదేవి, శ్రీను, భక్తులు మంచికంటి భాస్కర్, గుండా రమేష్,చిలకల గాంధీ, నాంపల్లి నరసింహ, భాగ్య,లక్ష్మణ్, శ్రీనివాస్, కందుకూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా భువనగిరి శివారులో ఉన్న స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 3.30 గంటల నుండే స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానెపల్లి రామారావు, మురళికృష్ణ, గోపికృష్ణ, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండల వ్యాప్తంగా అన్ని వైష్ణవ దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిటికీటలాడి శ్రీమన్నారాయణుడిని దర్శించి భక్తులు పులకించిపోయారు. శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం ఫౌండర్, చైర్మన్ మాజీ జెడ్పిటిసి కోటపుష్పలత మల్లారెడ్డి, కుటుంబసభ్యులు వివిధ ఆలయాల చైర్మన్లు, ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార దర్శనంతో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు

**ప్రజాపక్షం/మునగాల:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని బరాఖత్‌గూడెంలో ఎంతో చరిత్ర గల శ్రీవేంకటేశ్వరస్వామి వారు స్వయంభుగా ఉత్తరముఖంగా ఉండటంతో శుక్రవారం తెల్లవారుజాము నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు జరిపారు. దీంతో వేలాది మంది భక్తులు ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా దేవాలయ ప్రాంగణం మొత్తం గోవిందనామ స్మరణతో మారుమ్రోగింది. దేవాలయంలో క్యూలైన్ ఏర్పాటు చేయడంతో భక్తులు జాతీయ రహదారి వరకు నిలబడి విసుగు చెందకుండా స్వామి వారిని కనుల్లారా చూశారు. దేవాలయ అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే శుభాలు కలుగుతాయన్నారు. దేవాలయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాలయ కమిటి చైర్మన్ పొలిశెట్టి శ్రీనివాసరావు, డైరెక్టర్లు ఇనుగుర్తి వీరచారి, తులసి, గోవింద రామారావు, వెంకటరమణ, వట్టె సైదులు ల ఆధ్వ



ర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

దేవాలయం వద్ద పోలీస్ పటిష్ట బందోబస్తు

ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మునగాల సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, నడిగూడెం ఎస్ఐ అజయ్‌కమార్ ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి వాహనాలు ఇబ్బందులు కలగకుండా జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించి, క్యూలైన్, భక్తుల దర్శనం వద్ద పోలీసులు పటిష్టంగా పనిచేశారు



## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/భువనగిరి :** కల్యాణలక్ష్మీ , శాధీముభారక్ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు మంజూరైన చెక్కులను శుక్రవారం భువనగిరి పట్టణంలోని రావిభద్రారెడ్డి గార్డెన్స్‌లో ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాజి ఎంపిపి నరాల నిర్మల, మాజి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నగదు పారితోషకం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** పట్టణానికి చెందిన సాలంగి శీరిష ప్రసాద్ దంపతులకు జన్మించిన ఆడపిల్లకు వేయి రూపాయల నగదు పారితోషకంను అప్పటి అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు అందజేసినట్లు వాసవిక్లబ్ జిల్లా ఇన్‌ఛార్జి కలకోట లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2023 నాటి నుండి ఇప్పటి వరకు సుమారు 30 మంది ఆడపిల్లల తల్లిదండ్రులకు పారితోషకాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీనివాసరావు, రుద్రంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన దాసరి సతీష్ స్వప్నల ఇల్లు ఇటీవల విద్యుదాఘాతంతో పూర్తిగా కాలిపోయింది. యువజన కాంగ్రెస్ నాయకుడు ఆర్‌కె ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక పెద్ద వెంకటరమణ రైస్ మిల్ యాజమాన్యం మాశెట్టి శ్రీనివాస్ శుక్రవారం బాధిత కుటంపబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గూడపూరి శ్రీనివాస్, ఉబ్బపల్లి రాజశేఖర్, మంద శ్రీనివాస్, మిల్లు కార్మికులు రంజాన్, రాము పాల్గొన్నారు.





## క్రీడలు ప్రారంభం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండల కేంద్రంలో ఎస్‌వి ఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా విచ్చేసిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు శుక్రవారం క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గోదాదేవి కళ్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** మండలంలోని వాడయిగూడెంలో శ్రీ కంచి కామకోటి పీఠం సురేంద్రపురి పంచముఖ హనుమదీశ్వరదేవస్థానంలో 13న ఉదయం 11 గంటలకు శ్రీ గోదాదేవి వేంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవము నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ శ్రీమతి కుందా ప్రతిభ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 'ట్రెడిషనల్ డే' వేడుకలు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో యూనిటీ పీజీ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు ట్రెడిషనల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభలో భాగంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పండుగకు సంబంధించిన రకరకాల ముగ్గులు వేశారు. అలాగే నాట్య ప్రదర్శనను(రంగోలి) అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, ఎంబీఏ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.శ్రీనివాస్, కళాశాల ఏఓ పి.సునీత, కళాశాల హెచ్వోడి జి.సురేష్, అధ్యాపక బృందం వీ.రాధ, వీ.లతా, సంపత్, భరత్, నాగరాణి, యమునా, నరేందర్, ఉమా, క్రాంతి కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల తనిఖీ



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలని ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి బింసింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, బస్సు సౌకర్యం కల్పించడానికి ఇంటర్ బోర్డు కమిషన్ ఆలోచన చేస్తున్నారని త్వరలోనే అమలు చేసే అవకాశం ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు బాగా చదువుకొని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అధ్యాపకులు వారి భవిష్యత్తును మంచి ఫలితాలు తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల దహన సంస్కారాల్లో మానవత్వం చాటుకోవాలి



**ప్రజాపక్షం/కోదాడ:** దహన సంస్కారాలకు సహాయ సహకారాలు అందించడం పుణ్యకార్యమని కోదాడ ఎంఎల్‌ఎ పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం బాలాజీనగర్‌లోని వైకుంఠదామంలో మార్తి, లక్ష్మి నర్సయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు శివప్రసాద్ దాతృత్వంతో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కోల్డ్ చాంబర్ గదులను మాజీ ఎంఎల్‌ఎ వేనేపల్లి చందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. వైకుంఠ దామ నిర్మాణంలో ప్రభుత్వ స హకారంతో పాటు అదనంగా బారం కావడంతో పుట్టగుంట రమేష్‌బాబు జ్ఞాపకార్థం వారి కుమారులు పుట్టగుంట రవికిరణ్, సురేష్‌కుమార్ లు బాధ్యతలు తీసుకుని సుమారు 62 లక్షల రూపాయలు ఖర్చు చేసి నిరుపేదల అంతిమ సంస్కారాలు చేయడం మానవత్వం అన్నారు. ప్రతి వ్యక్తికి చివరి మజిలి శ్మశాన వాటిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్‌వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల కోటేశ్వరరావు, ఎర్నేనిబాబు, వైద్యులు రామరావు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం విద్యార్థికి పుణెలో డాక్టరేట్



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో చెందిన వీరమల్ల శివయ్య కుమారుడు వీరమళ్ల లింగస్వామి పేదరికం నుంచి వచ్చాడని, చిన్నప్పటి నుంచి తల్లి కష్టపడి చదివించిందని, తన తల్లి కష్టానికి తగు ఫలితంగా చదివి అనాటమిలో మోకాలి కీలు దానిలో ఉన్న వివిధ లిగ్మెంట్స్ మెనిస్కస్‌లపై చేసిన పరిశోధనలకు గాను డాక్టర్ డివై పాటిల్ విద్యాపీట్ యూనివర్సిటీ పూణె వారు గౌరవ డాక్టరేట్‌ను అందచేశారు. లింగస్వామి ప్రాధమిక విద్యను కొమ్మాయిగూడెంలో, హైస్కూల్ విద్యను రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీని నల్లగొండ నాగార్జున ప్రభుత్వ కళాశాలలో, పీజీని నార్కట్‌పల్లిలోని కామినేని మెడికల్ కళాశాలలో పూర్తి చేశారు. ప్రస్తుతం నీలిమా మెడికల్ కాలేజీ హైద్రాబాద్‌లో ప్రొఫెసర్‌గా ఎంబీబీఎస్ విద్యార్థులకు మెడికల్ అనాటమి బోధిస్తున్నారు.

## గరుడవాహనంపై నారాయణుడు...



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలో వేంచేసిన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి ఘనంగా జరిగింది. ప్రతః కాలంలోనే భక్తులు గోత్రనామాలతో విష్ణుసహస్రం,గోదా,రామానుజాష్టోత్తరాలు చేశారు. తిరుప్పావైని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. పెద్ద గరుడ వాహనంపై సీతాలక్ష్మణసమేత రామచంద్ర స్వామి వారిని అధిష్టింపజేసి ఉత్తర ద్వారం దగ్గరకు తెచ్చారు. ఉత్తర ద్వారాన్ని మామిడి తోరణాలు,పూల మాలలతో అలంకరించి,పట్టువస్త్రాలతో తెర ఏర్పాటు చేశారు. స్వామి వారి వాహనాన్ని భక్తులే బోయులుగా ఉత్తర ద్వారం దగ్గరకు తెచ్చారు. పురాతన కాలం నుండి కూడా ఈదేవాలయం ఉత్తర దిశలో నిర్మించి ఉండటం గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది. ధూప,దీప నైవేధ్యాలను సమర్పించి,మేళతాళాల నడుమ స్వామి వారి భక్తులు దర్శించుకున్నారు. అలావైకుంఠపురం నుండి నారాయాణుడు విచ్చేసిన అధ్భుత దృశ్యాన్ని అర్చకులు ఆవిష్కరింపజేశారు. మహిళలు దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, గుండా రమేష్,నందయ్య,బెల్లంకొండ సైదులు,వెన్న పద్మ,పిచ్చమ్మ,అర్చకులు నరసింహాచ్యాలు,భాస్కరాచార్యులు,మురళీకృష్ణమాచార్యులు,జగన్నాధచార్యులు,వెంకట నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని 34 మంది కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ లబ్ధిదారులకు శుక్రవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పంపిణీ చేశారు. ఆడబిడ్డ కుటుంబానికి ఉపయోగపడే ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజా పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని వీరేశం కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, మున్సపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, తహసిల్దార్, ఎంపిడివో, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/మునుగోడు :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన 92 కళ్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం మండలతహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి కోసం లబ్ధిదారులు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని అన్నారు.




## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ విష్ణుమూర్తికి అభిషేకాలు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరిలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయ నిత్య అర్చకులు శ్రీ ఆర్ నరేంద్ర శర్మ వారి ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ విష్ణుమూర్తికి అభిషేకములు వస్త్రాలంకరణ పుష్పాలంకరణ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చీకటిమల్లి రాములు రేణుక దంపతులు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బెల్ద వెంకన్న, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురుస్వామి, కోశాధికారి శ్యామ్ సుందర్ ఘటాని, ఉపాధ్యక్షులు చింత రవి, ఉటుకూరి భాస్కర్, చారి, ఎంకోజి, ఇరుకుల శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు. ఈరోజు ఆలయ ప్రాంగణంలో బాంబు స్కాడు తనిఖీ చేశారు.

## ముక్కోటి ఏకాదశి పూజలు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామినీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు శ్రీ స్వామి వారు ఉత్తర ద్వారంగా దర్శనమిచ్చారు. మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామిని వలిగొండ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వలిగొండ ఎస్ఐ యుగేందర్ గౌడ్ సకుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి కానుకలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు,ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ధర్మకర్థలు గుండు జగన్ మోహన్ రెడ్డి, అరూర్ వెంకటేష్, కొడితాల కరుణాకర్, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరుగ్యారంటీలు అమలు చేయాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం:** ఆరు గ్యారెంటీలు అమలు పర్చేంత వరకు ఉద్యమిస్తామని బిజేపి మండల పార్టీ అధ్యక్షులు పత్తిపాటి విజయ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజేపి మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాటిబోయిన లింగరాజుయాదవ్, బండారు నాగరాజు, కొమ్ము రమేష్, మామిడి వెంకటేశ్వర్లు, పొల్లా నర్సింహరావు, సాలె గోపి, చంద్రశేఖర్, ఉప్పతల మధు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏ యాదగిరి మృతి పట్ల సంతాపం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మంలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన వీఆర్ఏ కర్ర యాదగిరి గురువారం రాత్రి మృతిచెందగా విషయం తెలుసుకున తహసీల్దార్ లాల్‌బహదూర్, ఆర్ఐ, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది యాదగిరి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి ప్రభుత్వం నుంచి రూ.20 వేలు అందించారు.

## ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం పహిల్వాన్ పూర్ గ్రామ ఆడపడుచులందరికీ సంక్రాంతి పండుగ సందర్భంగా ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 12 ఆదివారం ఉదయం 5 గంటల నుండి ప్రారంభించడం జరుగుతుంది. అక్కడే విజేతలకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందనీ ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తెలిపారు. గెలుపొందిన వారితో పాటు పాల్గొన్న ప్రతి ఆడపడుచులకు బహుమతి అందజేస్తామని పేర్కొన్నారు.

## ఆరోగ్య పరీక్షలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని పల్లివాడ ప్రాథమికొన్నత పాశాలలో ఆర్‌బీఎస్‌కే టీంఎ వారిచే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణి చేసి మాట్లాడారు. విద్యార్థులకు సీజనల్ వ్యాదులు రాకుండా, ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, సవోబర్ సైదా, కల్యాణి, శ్వేత, ప్రదానోపాధ్యాయులు సుధారాణి, ఉపాధ్యాయులు ఘాసీరాం, హరికిషన్, కృష్ణయ్య, నిర్మల, జయస్త్రీ, భూపాల్, లలిత, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో కేపీఎల్ సీజన్ 3 క్రికెట్ పోటీలను బీజేపీ మండల పార్టీ అధక్షుడు బండ మధుకూర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలగోని నరసింహాలు ప్రారంబించి మాట్లాడారు. యువకులు శారీరక ధృఢత్వం కోసం ఆటలు ఆడాలని అన్నారు. జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలంలోని నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి, ముబారక్ చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణి చేశారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణి కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఎంపీడీఓ ఉమేష్ కుమార్, ఆర్ఐ తరుణ్ కుమార్,మాజీ జడ్పీటీసీ సభ్యులు సత్తయ్య యాదవ్, మాజి ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండ సాగర్ రెడ్డి పాల్గొన్నారు.



## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



**ప్రజాపక్షం/చిట్యాల:** టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ వారు మండలంలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినిలను శుక్రవారం శాలువాలతో సన్మానించి, మెమోంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ మాట్లాడుతూ సావిత్రీ బాయిని ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళా ఉపాధ్యాయిని సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏశమల్ల నాగయ్య, గడగోజు సతీష్, నాయకులు జానకి, రంగా రామలింగయ్య, తోట చంద్రశేఖర్, డాక్టర్ ఉప్పల పద్మ, మంపగుల అండాలు, బొప్పని యాదయ్య, పొట్టబత్తుల శ్రీనివాస్, విజయలక్ష్మి, రాధ, రఘు, సాయిబాబ, చంద్రశేఖర్, దాసరి శ్రీరాములు, రాంమ్మోహన్, సకినాల రవి, హనీష్, ఫాతిమా, వై జానకి, ఏ జ్యోతి, కౌసల్య, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాగర్‌లో ఉపముఖ్యమంత్రి పర్యటన



**ప్రజాపక్షం/నందికొండ:** ఆరు రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న గిరిజన,ఆదివాసీ సాధికారిత శిక్షణా కార్యక్రమం నేడు చివరి అంకానికి చేరుకోవటంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిలు రానున్నారు.ఈ సందర్భంగా స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మైదానంలో హెలీపాడ్ ను సిద్ధం చేశారు. వీరి రాక నిమిత్తం మంత్రి జానారెడ్డి స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ లు స్వాగతం పలకనున్నారు. ఆ తర్వాత వీరు స్థానిక ప్రాజెక్ట్ హౌస్ లో జరిగే గిరిజన,ఆదివాసీ సాధికారిత శిక్షణా కార్యక్రమంలో పాల్గొననున్నారు. వీరి రాక నిమిత్తము పోలీసులు స్థానికంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలీసు జాగిలాలతో, బాంబు స్క్వాడ్లతో హెలిపాడ్ పరిసర ప్రాంతాలను తనిఖీలు చేపట్టారు.

## ఆరోపణలు నిరూపిస్తే ఎంఎల్ఎతో రాజీనామా



**ప్రజాపక్షం/గుండాల:** ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యపై ఆలేరు మాజీ ఎంఎల్ఏ గొండిగి సునిత మహేందర్‌రెడ్డి చేసిన ఆరోపణలు వాస్తవం అయితే ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యతో రాజీనామా చేయిస్తానని మోత్కుర్ మార్కెట్ కమిటి చైర్మన్ విమల వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ 150 డాక్యుమెంట్‌ల విషయంలో ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య అనుచరులకు సంబంధం ఉన్నట్లు ఆరోపణలు చేస్తున్న మాజీ ఎంఎల్ఏ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి ఆ ఆరోపణలను నిరూపించాలని ఎంఎల్ఏపై చేసిన ఆరోపణలు నిజం అని తేలితే ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యతో రాజీనామా చేయిస్తానని అదే ఆరోపణలు నిజం కాకపోతే గొంగిడి సునిత పూర్తిగా రాజకీయాల నుండి తప్పుకోవాలని సవాల్ విసిరారు. రాజకీయంగా ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యను ఎదుర్కొలేక నిజంలేని నిందలు వేయడం సరి కాదన్నారు. ఈ విలేకరులు సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ ఎంపిపి కృష్ణారెడ్డి, బిక్షం, వేణుగోపాల్‌యాదవ్, దశరథ, మాజీ ఎంపిటిసి నరేష్, వెంకన్న, భాస్కర్ పాల్గొన్నారు.

## నీలం శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ సమక్షంలో నీలం శ్రీనివాస్‌యాదవ్ కేక్ కట్ కార్యకర్తలతో కలిసి ఆనందంగా వేడుకలు నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మండల అభివృద్ధి ప్రధాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, సుధాకర్, కోట్ల జగదీష్, శంకర్‌నాయక్, మంగ్యానాయక్, కైసర్‌ఖాన్, రవినాయక్, హరికృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉషయ్య పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** కాంగ్రెస్ పార్టీ నార్కట్ పల్లి మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పుట్టినరోజు సందర్భంగా మండలంలో వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పార్టీ నాయకులతో కలిసి ఉషయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి ఆశీషులు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బత్తుల ఉషయ్య పుట్టినరోజు ను పునస్కరించుకుని పట్టణంలో మనం స్వచ్చంద సంస్థ ద్వారా బాట సారులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, నేతగాని కృష్ణ, గడుసు శశిధర్ రెడ్డి, సాయిరాం, ప్రజ్ఞాపూరం సత్యనారాయణ, సమ్మద్, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.





## కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి

**ప్రజాపక్షం/మునగాల:** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు సుంకర అజయ్‌కుమార్.మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామశాఖ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. గ్రామశాఖ అధ్యక్షునిగా బెల్లంకొండ వెంకన్న, ఉపాధ్యక్షులుగా దొంతగాని లింగయ్య, తొండల లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా మండవ వీరబాబు, సహాయ కార్యదర్శులుగా ముదిగొండ సైదయ్య, అవరేసి సోమయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోలా ఉపేందర్, ఉదుం కృష్ణ, తొగరు సీతరాములు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బీభత్సంతో కూలిన రేకుల కప్ప



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఒక నిరుపేద వికలాంగుడి ఇంటి ఆవరణలో కోతులు సృష్టించిన భీభత్సంతో తీవ్రంగా నష్టపోయారు. గ్రామానికి చెందిన కొత్త సాయియాదవ్ అనే వికలాంగుడి ఇంటి ముందు నీడ కోసం సిమెంట్ రేకులతో తాత్కాలిక కప్పును నిర్మించుకున్నారు. కాగా శుక్రవారం ఒక కోతుల మూక ఇంట్లోకి మూకుమ్మడిగా చొరబడి నానా భీభత్సం సృష్టించాయి. వాటి దాడికి ఇంట్లో ఉన్న సాయియాదవ్ తల్లి భయంతో భయటికి పరుగులు తీసింది. కోతులు ఇంటి ఆవరణలో ఉన్న రేకుల షెడ్డును నిర్వీర్యం చేశాయి. ఇటీవలే దానిని నిర్మించుకున్న సాయియాదవ్ ఈ సంఘటనతో దుఃఖానికి లోనయ్యారు. కోతుల బెడద నుండి ప్రజలను, వారి ఆస్థులను కాపాడాలని గ్రామాస్థులు కోరుతున్నారు.

## అందరిపై వేంకటేశ్వరుడి ఆశీస్సులు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండి సకల జనులందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు పొందాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని ఉమ్మడి పెండ్లీపాకుల పీల్య తండాలో ఎస్సి, ఎస్టి కమిషన్ మెంబర్ నేనావత్ రాంబాబునాయక్ అంజలి దంపతులు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంను వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని మల్లెలగట్టు శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంతో పాటు వివిధ ఆలయాలలో భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్, పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, ముక్కమల్ల వెంకటయ్య, మండల అభివృద్ధి ప్రధాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతికి ప్రతీక ముగ్గులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మకర సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల హరిత హోటల్ సమీపంలో ఉన్న ది మాస్టర్ మైండ్స్ హైస్కూల్లో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయనిర్మల, అశ్విని, అరుణ, జ్యోతి,సువర్ణ,రుచిత,ఫాతిమారాణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ముందస్తుగా సంక్రాంతి వేడుకలను నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సికిందర్,ఫరంగీ, వెంకటయ్య,కొండ శ్రీనివాస్,మంజులత, స్వరూపరాణి, మీనా,అమీనా, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లమ్మ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హాలియా:** సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థినిలు ముగ్గులను తీర్చిదిద్దారు. సంక్రాంతి వైభవాన్ని ప్రతిబింబించేలా ఆకాంక్ష పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్, ఉపాధ్యాయులు మహమ్మద్ కరీం,నూకల సతీష్, గుండు రాజు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఇండియన్ ప్రిన్సెస్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల ప్రిన్సిపల్ జ్యాన్సీస్, డైరెక్టర్ హృదయ రాజులు విద్యార్థినీ, విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఉపేంద్ర, వరలక్ష్మి,సుజాత, రాధ, అరుణ, ఝాన్సీ, ఇందిర,అనూష, ఉష,రూతు, హసీనా,రాజారాణి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి కేరింతలతో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ



నేపథ్యంలో శుక్రవారం ఉత్సాహంగా బాల బాలికలు భోగి మంటలు రంవల్లులతో గాలిపటాలతో సాంప్రదాయ ఆటలతో పల్లెటూరి పండుగను కనుల పండువగ జరుపుకున్నారు. అకౌంట్స్ మేనేజర్ వంగూరి స్వాతి, విద్యార్థులు, తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్ళు పాల్గొన్నా రు.



**ప్రజాపక్షం/చిట్యాల:** సంక్రాంతి పండుగ సెలవులకు ముందు రోజైన శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాల ముగ్గుల పోటీలు, గాలి పటాల ఎగురవేత కార్యక్రమాలు బాలబాలికల ఆనందోత్సవాల మధ్య జరిగాయి. పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ వారు పాఠశాల తల్లుల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలిచిన వారికి స్కూల్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ చీరలను బహుమతులుగా అందజేశారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, లెంకల మాధవరెడ్డి, పి శ్రీనివాస్, ఉపాధ్యాయులు యానాల సరిత, కె సుధాకర్‌రెడ్డి, ఎన్ శారద, పి వెంకటేశ్వర్లు, సతీష్‌కుమార్, ఏ చైతన్య, ఊర్మిళ, బొప్పని యాదయ్య, శిరిష, విజయ లక్ష్మి , వనజ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్:** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని స్థానిక గ్రేట్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి సంక్రాంతి సెలవులను ప్రకటించిన నేపథ్యంలో పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులతో హరిదాసు, గంగిరెద్దు, వివిధ సాంప్రదాయ పద్ధతులలో వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, వంగూరి శ్రీనివాస్, బషీర్, శ్యాంసుందర్, వై. శ్రీనివాసులు, లింగస్వామి, శోభారాణి, సిహెచ్ మంజుల, మోక్షారాణి, సరిత, లక్ష్మి, హమీద, కల్పన, భాను సుల్తానా,పిఈటీ రాజలక్ష్మి,విద్యార్థినిలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** మున్సిపాలిటీ : స్థానిక చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకు న్నారు. ఈ వేడుకలకు గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ ,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిధిగా హాజరైనారు. విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగురంగులతో ఆటపాటలతో విద్యార్థులు హరిదాసు వేషాదారణతో సంక్రంతి పండుగకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ సత్యనారాయ ణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు :** సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక సన్‌షైన్ పాఠశాలలో విద్యార్థినిలు పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులతో రంగవల్లులను కన్నుల పండువగా తీర్చిదిద్దారు.







అనంతరం పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది రైతులకు పెద్ద పండుగ అని అన్నారు. హరిదాసు , గంగిరెద్దులు గొబ్బెమ్మలు మొదలగు వాటితో సంక్రాంతి పండుగ కళకళలాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రవికాంత్ , వినయ్, నాగమణి, లతీఫ్ పాషా ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మరియానికేతన్ పాఠశాలలో...**

మున్సిపాలిటీలోని మరియానికేతన్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు పాఠశాల ఆవర ణలో రంగురంగుల మగ్గులతో రంగవల్లులను చూడ ముచ్చటగా కన్నుల పండువగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెంట్ సిస్టర్ బాలశౌరిముత్తు , సిస్టర్ కల్పన , సిస్టర్ జసింత, సిస్టర్ హసినా, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో సంక్రాంతి సంబురాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ముందస్తుగా నిర్వహించి వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియచేశామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బాలునాయక్, ట్రస్మా జనరల్ సెక్రటరీ గాదె రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, డాక్టర్ జి.స్వాతి, కైరళి స్కూల్ ప్రిన్సిపాల్ ఖాజా వరలక్ష్మి, గ్రీన్ ఉడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి చంద్రకళ, ఎస్పీఆర్ ప్రిన్సిపాల్ నీలిమారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** విద్యార్థులు క్రమశిక్షణ, విధేయత ప్రాధాన్యత అని, ప్రతి విద్యార్థి మంచిగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ జులియాన, క్యాషియర్ శ్వేతలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయంలో విద్యార్థులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలిపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఉషరాణి, ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, ఎవో ఆర్.ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు గోపాలరావు, అంజయ్య, ఉమా తదితరులు పాల్గొన్నారు.





## గోవులో సకల దేవతలు

**ప్రజాపక్షం/నార్కెట్‌పల్లి:** గోవులో సకల దేవతలుకొలువై ఉంటారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ కాశ్మీరు నుండి నుండి కన్యాకుమారి వరకు గోవుతో మహాత్మాదయాత్రను చేపడుతున్న అయ్యప్ప దీక్షా పరాయణుడు అఖిల భారత గోల్డ్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలకృష్ణ గురుస్వామి పాదయాత్ర శుక్రవారం ఉదయం నార్కెట్‌పల్లి కి చేరుకుంది. మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం నందు శ్రీ బాలకృష్ణ గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొద్దిసేపు విశ్రాంతి తర్వాత కొనసాగిస్తున్న గోరక్షణ మహా పాదయాత్రను శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పెందోట సోమయ్య శుక్రవారం జండా ఊపి పాదయాత్రను ప్రారంభించిన బాలకృష్ణ గురుస్వామి బృందానికి దేవస్థానం అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంత చార్యులు స్వాగతం పలికి సత్కరించారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా మధుకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల బీజేపీ అధ్యక్షుడిగా కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బండ మధుకర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, కార్యకర్తలను, నాయకులను కలుపుకోని స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్యకు, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్నలకు, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## అసత్య ఆరోపణలు సరికాదు



**ప్రజాపక్షం/మోటకొండూర్:** ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను రాజకీయంగా ఎదుర్కో లేక బిఆర్‌ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అసత్య ఆరోపణలు చేస్తున్నారని, బహిరంగ చర్చలకు రావాలని మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మాజీ జడ్ పిటిసిలు కోంతం మోహన్ రెడ్డి, గంగపురం మల్లేష్‌లు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండు రంగం గౌడ్,కాంగ్రేస్ పార్టి జిల్లా నాయకులు భూమాండ్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్, మండల కార్యదర్శి గిరిబోయిన మల్కయ్య పాల్గొన్నారు.

## ఆరోపణలు మానుకోవాలి



**ప్రజాపక్షం/మోటకొండూరు:** కొంతం మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతపై అసత్య ప్రచారం మానుకోవాలని టిఆర్‌ఎస్ మండల పార్టీ నాయకులు హెచ్చరించారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పూటకో పార్టీ మార్చుతూ సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసిగా గెలుపొంది గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం చేసి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిల సహకారంతో బయటపడ్డ విషయం అప్పుడే మర్చిపోయి కోంతం మోహన్ రెడ్డి మాట్లాడుతున్నాడని మండల బిఆర్‌ఎస్ నాయకులు ఎగ్గిడి క్రిష్ణ, మాజీ కో ఆప్షన్ మెంబర్ యండి బురాన్‌లు ఆరోపించారు. మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, సీనియర్ నాయకులు బొలగాని లక్ష్మి నారాయణ, శ్రీశైలం, దడిగ మధు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం..!

**-ఛిద్రమవుతున్న చిన్నారుల భవిష్యత్తు -చోద్యం చూస్తున్న అధికారులు**





**ప్రజాపక్షం/బోనకల్‌:** మండలంలోని కలకోట గ్రామ సమీపంలోని మున్నేరు వాగు పక్కన గల ఇటుకబట్టీలలో నిండా పది, పన్నెండు యేళ్లు లేని చిన్నారులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారు. ఇటుక బట్టీలు వైరామధిర ప్రధాన రహదారి పక్కనే ఉన్నా అధికారులు చోద్యం చూస్తున్నరే తప్ప, చర్యలు తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఆడుతూ పాడుతూ స్కూల్‌కి వెళ్లాల్సిన వయసులో బాల కార్మికులుగా వెట్టిచాకిరి చేయిస్తున్నా ..కార్మిక శాఖ అధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదని ప్రజలు వాపోతున్నారు. నిత్యం ఇటుగా పంచాయతీ, రెవెన్యూ, విద్యా శాఖ, కార్మిక శాఖ అధికారులు ప్రయాణిస్తూ ఈ చిన్నారుల అవస్థలు చూస్తూ, పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇక్కడ ఇటుకలు తయారీ స్థానికులు కాకుండా వరంగల్, నల్గొండ జిల్లాల కూలీలను, ఒడిశా, బీహార్ రాష్ట్రాల కూలీలను తక్కువ రేటు తీసుకువచ్చి ఇటుకలు తయారు చేయిస్తారు. వీరితో పాటు వీరి పిల్లలను కూడా నిబంధనలకు విరుద్ధంగా పనిచేయిస్తున్నారు. ఇటుక బట్టీల నిర్వహణ కోసం ఇతర ప్రాంతాల నుంచి కార్మికుల కుటుంబాలను తీసుకువస్తున్న బట్టీల యజమానులు వారి సంక్షేమాన్ని మాత్రం విస్మరిస్తున్నారు. కార్మికులకు కనీస వసతులు కల్పించపోగా, వారి పిల్లల ఆలనాపాలనా కూడా విస్మరించి, వారితో కూడా వెట్టిచాకిరి చేయిస్తున్నారు. ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులకు వేతన చట్టంలో అనేక నిబంధనలు ఉన్నా వేతనాలు బ్యాంకు ద్వారా మాత్రమే.. చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఇటుక బట్టి వ్యాపారులు తక్కువ వేతనాలు ఇచ్చి వారి శ్రమను దోపిడి చేస్తున్నారు.

**-బాలకార్మికులను బడిలో చేర్పాలి :**
**ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్**



ఇటుక బట్టీలలో పనిచేసే చిన్నారుల భవిష్యత్ చిద్రం అవుతున్నాయి. ఇటువంటి చిన్నారులను ప్రభుత్వాలు గుర్తించి బడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రతి మండలంలో విద్యా, కార్మికశాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి బాలకార్మికులను గుర్తించి పాఠశాలలలో, హాస్టళ్లలో చేర్పాలి. కార్మిక శాఖ వారు చిన్నారుల తల్లిదండ్రులైన కార్మికులకు కనీస వేతన చట్టం నిబంధన ప్రకారం వారికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

**సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆర్గారంటీల హామీలను నెరవేర్చాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండల పరిధిలోని మేడిదపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బండి రమేష్ పాల్గొని వేగినాటి మంగతాయి అధ్యక్షతనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని ఆయన అన్నారు. ఎప్పటినుండో పెండింగ్లో ఉన్న ఫంక్షన్లో రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని వారికి వెంటనే బ్యాంకులలో తిరిగి రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో ఎంతోమంది భూ సమస్యల లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూమాత పేరిట ప్రభుత్వం తీసుకొస్తున్న ధరణి మార్పులను వెంటనే చేసి భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కార్యదర్శి వర్గం ను ఎన్నుకున్నారు కార్యదర్శివర్గ సభ్యులుగా కొమ్ము శ్రీను అంగిరేకుల నరసయ్య, పద్మనాభుల సుధాకర్, వేగినాటి మంగతాయి బిగి రమేష్, కొత్తపల్లి వెంకన్న, దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరరావు, 9 మందితో మండల కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు ఎస్.డి బసీరుద్దీన్, కొలిచలం స్వామి బండారి సైదులు మాచర్ల రాజశేఖర్ దిండు మంగపతి నర్సుల వెంకటేష్, తంగేళ్ల రమేష్, దొడ్డలింగస్వామి కోట ఉపేందర్ రెడ్డి, కోడి లింగయ్య, గోపోజ్ రవి, రమేష్, చిట్టి వెంకటరెడ్డి, మోర ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తే సైబర్ క్రైమ్ ఫ్రీ కాల్ 1930**



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** సమాజంలో ప్రజలను మోసం చేసేందుకు నేరస్తులు వివిధ రూపాల్లో చోరీలకు పాల్పడుతుంటే ఇటీవల ఆన్లైన్ మోసాలు ఎక్కువ అవుతున్నాయని తిరుమలాయపాలెం అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి అన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి సూచనల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో వీడియో కాల్ చేస్తూ, బెదిరిస్తూ అకౌంట్లో ఉన్న డబ్బులు తీయడం జరుగుతుందని ఆయన అన్నారు. తెలియని కాల్స్ వచ్చినప్పుడు ఫోన్ తీయకూడదని ఆన్లైన్ మోసాలు ఎక్కువ అవుతున్నాయని ఆన్లైన్ బెట్టింగులు జరుగుతున్నాయని అలాంటి వాటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇటీవల పోలీస్ దర్యాప్తు సంస్థల పేరుతో వీడియో కాల్ వస్తే నమ్మవద్దని, అలాంటి కాల్ వచ్చినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ ఫ్రీ కాల్ 1930 కు కాల్ చేసి తెలియజేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పాలేరు 'ఆత్మ' ఛైర్మన్‌గా చావా శివరామకృష్ణ



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** పాలేరు నియోజకవర్గ ఆత్మ ఛైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ ఎన్నికయ్యారు. కూసుమంచి మండలం కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారుల కమిటీ నిర్వహించిన సమావేశంలో ఆయనను ఎన్నిక చేశారు. ఆయనతో పాటుగా డైరెక్టర్లు గా మరికొందరిని ఎంపిక చేశారు.త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన చావా శివరామకృష్ణ తొలి నుండి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరునిగా ఉంటూ ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎ సరిత, ఏఓలు నారెడ్డీ సీతారాం రెడ్డి, రామడుగు వాణి, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మువ్వా



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించి కాకర్లపల్లి రోడ్ లో గల కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో టిజిఐడిసి చైర్మెన్ మువ్వా విజయబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలో పలు కుటుంబాలను మువ్వా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిజిఐడిసి చైర్మెన్ మువ్వా విజయబాబు తో పాటు కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, మధు, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు కోటేశ్వరరావు, కాలినేని రాజేష్, దొడ్డా కిషోర్, దొడ్డా అమ్ములు, చంద్రశేకర్, వేంపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండల బిజెపి నూతన అధ్యక్షునిగా చల్లా నాగులు



**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండల బిజెపి పార్టీ నూతన అధ్యక్షునిగా చల్లా నాగులు ఎన్నికయ్యారు. అనతికాలంలోనే పార్టీ అభివృద్ధికి మండల స్థాయి నుండి ఎంతగానో కృషి చేసి పార్టీ ప్రతిష్టకు దోహదపడిన నాగులను అధిష్టానం తల్లాడ బిజెపి పార్టీ అధ్యక్షునిగా నియమించారు. ఈసందర్భంగా నాగులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షునిగా నియమించిన అధిష్టానానికి, పదవి వచ్చేందుకు సహకరించిన మండల నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తల్లాడ మండలంలో పార్టీ అభివృద్ధికి తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని దేవాలయాల్లో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నాచారం శ్రీఅద్భుత వెంకటేశ్వరస్వామి గార్లవొడ్డు లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయాల్లో శుక్రవారం మహిళలు, ప్రజలు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో పూజారులు ఉత్తర ద్వారం తెరిచి భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయాల ధ్వజ స్థంభాల వద్ద భక్తులు పసుపు, కుంకుమ వేసి పూజలు చేశారు. ఆలయాలకు వచ్చిన భక్తులకు స్వామి వార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ప్రసాద్, వేద పండితులు, నాగరాజాచార్యులు, వేణుగోపాలచార్యులు, గ్రామస్థులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కోసూరి నర్సింహారావు, చందమామ నర్సింహారావు, వరశంకర ప్రసాద్, మానుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు స్వీకరించేందుకు 'క్యూఆర్ కోడ్'



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు తమతో పోలీస్ స్టేషన్ అధికారి, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఫిర్యాదు స్వీకరించే విషయంలో, ఎఫ్ఐఆర్ నమోదు చేసే విషయంలో, ఈ చలానా జరిమానా విధించే సమయంలో, ఏ విధంగా వ్యవహరించారు మరియు సిబ్బంది పనితీరు గురించి క్యూర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయం తెలియపరచాలనే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, డిజిపి డాక్టర్ జితేందర్ అమలుపరిచిన క్యూఆర్ కోడ్ విధానం ద్వారా ఫిర్యాదుదారులు మరియు మండల ప్రజలు తమ యొక్క అభిప్రాయాన్ని తెలియపరచాలని నూతన క్యూఆర్ కోడ్ ను ప్రవేశపెట్టడం జరిగినది. ఈ క్యూఆర్ కోడ్ శనివారం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ నందు ఎస్.ఐ రవి సిబ్బందితో కలిసి స్టేషన్ నందు అంటించారు.